సాక్షి రంగారెడ్డి

శనివారం । 13 । ఏప్రిల్ । 2024



ఓటుతో బుద్ధి చెప్పాలి

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి పేర్కొన్నారు. 10లో ▸



బసవేశ్వరుడి సేవలు..

గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ బసవేశ్వరుడని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు సంగమేశ్వర్ అన్నారు. 10లో ▸



అభివృద్ధిపై అవగాహన లేదు

కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధిపై అవగాహన లేదని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విమర్శించారు. 10లో ▸

న్యూస్‌రీల్

అంబులెన్స్ ఆకస్మిక తనిఖీ



108 అంబులెన్స్‌ను తనిఖీ చేస్తున్న ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ తదితరులు

యాచారం/ఇబ్రహీంపట్నంరూరల్: యాచారం, ఇబ్రహీం పట్నంలోని 108 అంబులెన్స్‌లను శుక్రవారం ఉదయం ఉన్నతాధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్, ఈఎంఈ రాజబాబు అంబులెన్స్ సేవలపై ఆరా తీశారు. అంబులెన్స్‌లో 24 గంటల పాటు సరిపడా ఇంజక్షన్లు, మందులు, ఇతర సామగ్రి అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమాచారం అందిన వెంటనే ప్రమాద స్థలానికి చేరుకోవాలని, ప్రజల ప్రాణాలను కాపాడేలా కృషి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఈఎంటీ భరత్, పైలెట్ నవీన్‌లు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంవీ రమణ

ఇబ్రహీంపట్నం రూరల్: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని చేతి వృత్తిదారుల రాష్ట్ర కన్వీనర్ ఎంవీ రమణ కోరారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు, సామాజిక న్యాయ సాధన కోసం ఈ నెల 5 నుంచి 14 వరకు జరుగుతున్న జనజాతర ఉత్సవాలకు శుక్రవారం ఇబ్రహీంపట్నంలోని పాషానరహరి స్మారక కేంద్రంలో చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ.. ఆర్‌ఎస్‌ఎస్ కనుసన్నల్లో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్ర చేస్తుందన్నారు. లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పొరేట్ శక్తులకు అమ్ముతోందని, దీంతో ప్రభుత్వ రంగం దివాలా తీస్తుందన్నారు. ప్రైవేటు పరం చేయడంతో దళిత, గిరిజన, బలహీన వర్గాల రిజర్వేషన్లకు గండి కొడుతుందన్నారు. జిల్లా కన్వీనర్ గొరెంకల నర్సింహ మాట్లాడుతూ.. పూలే, అంబేడ్కర్ జయంతుల సందర్భంగా శనివారం వీకే కన్వెన్షన్ హాల్‌లో సదస్సు నిర్వహిస్తున్నామని, దీనికి బహుజన నేత కదిరేకృష్ణ, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ విచ్చేస్తున్నరన్నారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటనర్సయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు యాదయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

పరిష్కార 'మార్గం' ఏదీ?

హైదరాబాద్–బీజాపూర్ రహదారి నిత్యం నెత్తురోడుతోంది. ఇప్పటికే అనేక మంది మృత్యువాత పడ్డారు. వందలాది మంది క్షతగాత్రులయ్యారు. అయినా నేతల హృదయాలు చలించడం లేదు. ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా.. ఏ నేత ఇక్కడ పర్యటించినా.. వారి నోట ఈ రోడ్డు విస్తరణ అంశమే ప్రధాన ఎజెండాగా మారుతోంది. తర్వాత ఎన్నికల ప్రచారంతో పాటే ఆ హామీ కనుమరుగవుతోంది. ఎప్పటికి పరిష్కారం అవుతుందో వేచి చూడాలి.



హైదరాబాద్- బీజాపూర్ రహదారిపై ప్రమాదకర మలుపు



రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు (ఫైల్)

నిత్యం నెత్తు'రోడ్డు'తోంది

- హైదరాబాద్–బీజాపూర్ విస్తరణలో తీవ్ర జాప్యం
- ఎన్నికలు వచ్చాయంటే అన్ని పార్టీలకు ప్రచారాస్త్రం
- మరోసారి అందరికీ ఇదే ఎజెండా
- ఇప్పటికైనా మోక్షం కలిగేనా?

చేవెళ్ల: హైదరాబాద్, బీజాపూర్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్ –163)పై నిత్యం వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. హైదరాబాద్ నుంచి తెలంగాణలోని పలు జిల్లాలను కలుపుతూ కర్ణాటక రాష్ట్రానికి అనుసంధానంగా ఉన్న రోడ్డును కేంద్రం జాతీయ రహదారిగా గుర్తించింది. టీఎస్‌పీఏస్ జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు.. మన్నెగూడ నుంచి పరిగి వరకు రెండు భాగాలుగా రోడ్డు విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిధులు సైతం మంజూరు చేసింది. మన్నెగూడ నుంచి పరిగి వరకు రోడ్డు విస్తరణ పనులు గతంలోనే పూర్తి చేశారు. ఇక మిగిలింది టీఎస్‌పీఏస్ జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు. చేవెళ్ల లోక్‌సభ పరిధిలోని నియోజకవర్గాలను కలుపుతూపోయే రోడ్డు కావటంతో ఈ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థులకు ప్రధాన అస్త్రంగా మారింది. ఈ రోడ్డు పూర్తయితే చేవెళ్ల, పరిగి, వికారాబాద్, కొడంగల్, తాండూరు నియోజకవర్గాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది.


అడగడుగునా అడ్డంకులే..

టీఎస్‌పీఏస్ జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగులేన్ల రోడ్డు పనులకు 2022 ఏప్రిల్ 29న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు. 46 కిలోమీటర్ల రోడ్డు పరిధిలో 18 అండర్‌పాస్‌లు, మొయినాబాద్, చేవెళ్ల వద్ద రెండు బైపాస్ రోడ్లతో విస్తరణ చేయాల్సి ఉంది. 145.42 హెక్టార్ల భూసేకరణ అవసరం. రూ.928.41కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ పనుల కాంట్రాక్ట్‌ను అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మెఘా ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్ సంస్థ టెండర్ ద్వారా దక్కించుకుంది. కానీ భూసేకరణ, చెట్ల తొలగింపు, కోర్టు కేసులతో విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. 90శాతం భూసేకరణ పూర్తయినప్పటికీ చెట్ల తొలగింపునకు సంబంధించి గ్రీన్ ట్రిబ్యునల్ కేసుతో పనులకు బ్రేక్‌లు పడ్డాయి.

పదేళ్లలో 1,600 ప్రమాదాలు

పెరిగిన జనాభా, వాహనాల సంఖ్యకు తగిన విధంగా ఈరోడ్డు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. పదేళ్లలో వేల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు, వందల సంఖ్యలో మరణాలు సంభవించాయి. వందలాది మంది క్షతగ్రాతులుగా మారారు. పోలీసు రికార్డుల ప్రకారమే చేవెళ్ల, మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో 1,600కు పైగా ప్రమాదాలు జరిగాయి. ఇందులో 600కు పైగా ప్రాణంతకమైనవి కాగా మరో వేయి వరకు గాయాలతో బయటపడ్డవిఉన్నాయి. ఈ సంఖ్య ఏటా పెరుగుతూ పోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రమాదకరమైన మలుపులు, ఇరుకు రోడ్డుతో నిత్యం ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతూ వామ్మో ఆ రోడ్డా అనే పరిస్థితికి వచ్చింది.

రోడ్డును పూర్తి చేయిస్తా



రహదారి విస్తరణకు నిధులు మంజూరయ్యేలా చేశాను.పనుల కోసం వెంటపడి మాట్లాడి టెండర్ల ప్రక్రియ పూర్తి చేయించా. చెట్ల తొలగింపుపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేయడంతో రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి క్లియర్ చేసేందుకు కృషి చేశా. నేషనల్ హైవే అధికారులతో మాట్లాడా. ప్రజలు ఆశీర్వదించి మళ్లీ గెలిపిస్తే వెంటనే పూర్తి చేయించే బాధ్యత తీసుకుంటా.

– గడ్డం రంజిత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి

నేనే మంజూరు చేయించా



నేను ఎంపీగా ఉన్నప్పుడే జాతీయ రహదారిగా గుర్తించేలా చేశా.కేంద్రాన్ని ఒప్పిస్తే రాష్ట్రం భూసేకరణ చేయకపోవడంతో ఆగిపోయింది. పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రోడ్డు పూర్తి కాలేదు. సకాలంలో భూసేకరణ చేసి టెండర్లు పిలచి ఉంటే ఇప్పటికే పూర్తయ్యేది. ఈసారి నన్ను గెలిపిస్తే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వెంటనే పూర్తయ్యేలా చూస్తా.

– కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ ఎంపీ అభ్యర్థి

విస్తరణతోనే ప్రమాదాల నివారణ



హైదరాబాద్–బీజాపూర్ రహదారి రెండు వరుసలే ఉండటంతో ట్రాఫిక్ సమస్య జఠిలంగా మారింది. నిత్యం వాహనాల రద్దీ నెలకొంటోంది. దీని కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏ చిన్న ప్రమాదం జరిగినా కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్డు విస్తరణ పూర్తయితే ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది.

– లక్ష్మారెడ్డి, సీఐ, చేవెళ్ల



చేవెళ్లలో కేసీఆర్ బహిరంగ సభకోసం ఏర్పాటు చేసిన వేదిక

సభకు సన్నద్ధం

- నేడు చేవెళ్లలో బీఆర్‌ఎస్ బహిరంగ సభ
- హాజరుకానున్న మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్
- ఏర్పాట్లు పూర్తి చేసిన పార్టీ శ్రేణులు
- భారీగా జనసమీకరణకు కసరత్తు

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ చేవెళ్ల నుంచి ప్రారంభించనున్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపుకోసం శనివారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించే బహిరంగ సభకు హాజరుకానున్నారు. ఈ మేరకు చేవెళ్లలోని ఫరా ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేశారు. లోక్‌సభ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, ప్రజలను తరలించేందుకు సన్నద్ధమయ్యారు. సభను విజయవంతం చేసేందుకు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఎన్నికలను కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మెజార్టీ ఎంపీ సీట్లు గెలుచుకుంటే బీఆర్‌ఎస్‌కు తిరుగుండదని నిరూపించాలని చూస్తున్నారు. పార్టీకి పూర్వ వైభవం రావాంటే ఈ ఎన్నికల్లో గెలుపు తప్పనిసరని భావిస్తున్నారు. సభను విజయవంతం చేసేందుకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి నాయకత్వంలో ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు భారీగా జనసమీకరణ చేస్తున్నారు. ఈ మేరకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.. పరిగి, తాండూరు, వికారాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీలు, మాజీ ఎమ్మెల్యేలు మహేశ్వర్‌రెడ్డి, పైలెట్ రోహిత్‌రెడ్డి, మేతుకు ఆనంద్‌కు బాధ్యతలు అప్పగించారు.

కేసీఆర్ సభను జయప్రదం చేద్దాం

- మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి



సభావేదికను పరిశీలిస్తున్న సబితారెడ్డి, కాలె యాదయ్య, స్వామిగౌడ్ తదితరులు

చేవెళ్ల: మండలకేంద్రంలోని ఫరా ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో శనివారం నిర్వహించే మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేద్దామని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు సభా ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య, మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, గట్టు రాంచందర్‌రావు, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్, డీసీఎంఎస్ కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు కార్తీక్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు, రైతులను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అప్పుడే ప్రజల నుంచి వ్యతిరేకత మూటగట్టుకుంటోందన్నారు. చేవెళ్ల గడ్డపై బీఆర్‌ఎస్ అభ్యర్థిగా కేసీఆర్ ఎవరిని పంపించినా గెలిపించిన చరిత్ర ఉందన్నారు. గతంలో విశ్వేశ్వర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డిని పంపిస్తే గెలిపించారని గుర్తు చేశారు. కానీ వారు స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మారారని అన్నారు. ఈసారి బీసీ నాయకుడు, ఎంతో రాజకీయ అనుభవం ఉన్న కాసాని జ్ఞానేశ్వర్‌ను పంపించారని.. ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ మాట్లాడుతూ.. బీసీ నాయకుడిని గెలిపించుకునేందుకు బీసీలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చేతులు కలిసినా.. మనసులు కలిసేనా?

- పాత, కొత్త నేతల మధ్య కుదరని సయోధ్య
- కాంగ్రెస్‌లో కనిపించని సమన్వయం
- వలస నేతలతో కలిసిపోని కేడర్
- ఆయా నియోజకవర్గాల్లో విచిత్ర పరిస్థితి



సాక్షి, రంగారెడ్డి జిల్లా: కాంగ్రెస్‌కు పెద్ద చిక్కొచ్చిపడింది. అధికారంలోకి రాగానే వలసలను ప్రోత్సహించడం పార్టీని నమ్ముకున్న కేడర్‌ను అసంతృప్తికి గురిచేసింది. కష్టకాలంలో వెన్నంటి నిలిచిన తమను కాదని ప్రత్యర్థి పార్టీల నాయకులను చేర్చుకోవడం వారిని నైరాశ్యంలోకి నెట్టింది. మొన్నటి వరకు ప్రత్యర్థులుగా ఢీ అంటే ఢీ అని పోరాడిన తమను జంప్ జిలానీలతో కలిసి నడవాలని అధిష్టానం ఆదేశించడం జీర్ణించుకోలేకపోతోంది. పాత, కొత్త నాయకుల మధ్య కొరవడిన సమన్వయం లోక్‌సభ ఎన్నికల ప్రచారంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గ్రేటర్‌లో ఘోర పరాభవం మూట గట్టుకున్న హస్తం పార్టీ.. ఫిరాయింపులను ప్రోత్సహించడం ద్వారా ఎన్నికల్లోపు బలపడాలని భావించింది. అందుకు తగ్గట్టు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, బడా నేతలపై వల విసిరింది. ఈ దిశగా చేరికల పర్వాన్ని కొనసాగిస్తోంది. ఇదే ఆ పార్టీకి కష్టాలను తెచ్చి పెడుతోంది.

రంజిత్‌పై రుసరుసలు

- చేవెళ్ల లోక్‌సభ స్థానం పరిధిలోనూ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ స్థానం నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ జెడ్పీ చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి వర్గం రంజిత్ ప్రచార కార్యక్రమాలకు దూరం పాటిస్తోంది.
- చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ గ్రూపులుగా విడిపోయింది. భీం భరత్, దర్శన్, వసంతం మూడు గ్రూపులుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ గ్రూపులకు తోడు బీఆర్‌ఎస్ నుంచి వచ్చిన వలస నేతలు.., పాత నేతలతో కలిసిపోవడం లేదు.
- మహేశ్వరంలో బీఆర్‌ఎస్ నుంచి అనేక మంది ద్వితీయ శ్రేణి నేతలు కాంగ్రెస్‌లో చేరారు. పాత, కొత్త నేతల మధ్య ఇప్పటికీ సమన్వయం కుదరలేదు. మాజీ ఎమ్మెల్యే తీగల, జెడ్పీ చైర్‌పర్సన్ అనిత వర్గంతో కలిసిపోవడానికి సీనియర్లు అంతగా ఆసక్తి చూపడంలేదు.

రాజేంద్రనగర్‌లోనూ అదే సీను

- రాజేంద్రనగర్‌లోనూ రెండు వర్గాల మధ్య అంతర్గత పోరు కొనసాగుతోంది. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన నరేందర్‌ను కాదని జ్ఞానేశ్వర్‌కు పెద్దపీట వేయడం పార్టీలో అసంతృప్తికి తావిచ్చింది. కొత్తగా చేరిన నేతలు ఇంకా క్రియాశీలం కాకపోగా.. పాత నేతల మధ్య కొరవడిన ఐక్యత పార్టీని ఇరకాటంలో పడేస్తోంది.
- శేరిలింగంపల్లిలోనూ మూడు గ్రూపులు కొనసాగుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఆశించి భంగపడిన రఘునాథ్‌యాదవ్, పోటీ చేసి ఓటమి పాలైన జగదీశ్వర్‌గౌడ్, జెర్రిపాటి జైపాల్ మధ్య సమన్వయ లేమి లోక్‌సభ ఎన్నికల్లోనూ ప్రభావం చూపే అవకాశం లేకపోలేదు.
- వికారాబాద్‌లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త మధ్య నెలకొన్న వర్గపోరు ఆ పార్టీకి ఇబ్బందులను సృష్టించే అవకాశం ఉంది. తాండూరులో కొత్తగా పార్టీలో చేరిన వారికి, పాత కాంగ్రెస్‌కు మధ్య అస్సలు పొసగడం లేదు. పరిగిలో నామినేటెడ్ పోస్టులు ఆశించి భంగపడిన నేతలు ఆ పార్టీపై అసంతృప్తితో ఉన్నారు. వీరంతా ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేస్తారా? అంటే అనుమానమే.

మల్కాజ్‌గిరిలో తీవ్ర అసమ్మతి

- మల్కాజ్‌గిరి లోక్‌సభ స్థానం పరిధిలోని కంటోన్మెంట్‌లోనూ అసమ్మతి రాజుకుంది. మొన్నటి శాసనసభ ఎన్నికల్లో బీజేపీ తరఫున బరిలోదిగిన శ్రీ గణేశ్ అనూహ్యంగా కాంగ్రెస్ గూటికి చేరి టికెట్ దక్కించుకోవడం స్థానిక నేతలకు మింగుడుపడడంలేదు. 2018 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన గద్దర్ తనయ వెన్నెల వర్గం.. తాజా పరిణామాలను జీర్ణించుకోలేకపోతోంది.
- ఎల్బీనగర్‌లో పార్టీ ఇప్పటికే మూడు గ్రూపులుగా విడిపోయింది. మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మధుయాష్కీ నియోజకవర్గ ఇన్‌చార్జిలుగా చెలామణి అవుతున్నారు. ఈ పరిణామాలే ఇటీవల ఎల్‌బీ నగర్ సీటు చేజారడానికి ఓ కారణంగా చెప్పొచ్చు. ఓటమి నేర్పిన పాఠాల నుంచి పార్టీ నాయకులు ఇంకా గుణపాఠం నేర్వకపోవడం గమనార్హం. వీరి పోరు ఇలావుంటే పార్టీలో చేరిన కార్పొరేటర్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్ రమణారెడ్డి, నాయకుడు నల్లా రఘుమారెడ్డి వ్యవహారశైలిపై పాత నేతలు పెదవి విరుస్తున్నారు.
- ఉప్పల్‌లోనూ పాత కొత్త నేతల మధ్య వర్గపోరు కొనసాగుతోంది. నిజానికి మల్కాజ్‌గిరి టికెట్‌ను మాజీ మేయర్ బొంతు రాంమోహన్ ఆశించి పార్టీలో చేరారు. తీరా ఆయనకు కాకుండా స్థానికేతరులకు టికెట్ కేటాయించడంతో ఆయన వర్గం స్తబ్దుగా ఉండిపోయింది.
- కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ బీజేపీని వీడి ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. ఆయన చేరికను సీనియర్ నేత కొలను హన్మంతరెడ్డి జీర్ణించుకోలేక పోతున్నారు. ఇద్దరు నేతల మధ్య నెలకొన్న అంతర్గత పోరు ఎన్నికల ప్రచారంపై ప్రభావం చూపనుంది.
- మల్కాజ్‌గిరిలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నీ తానై వ్యవహరిస్తున్నప్పటికీ..లోక్‌సభ టికెట్ ఆశించి భంగపడటంతో ఆయన కేడర్ నిరాశతో ఉంది. కూకట్‌పల్లిలో బండి రమేష్, సత్యం శ్రీరంగంల మధ్య వర్గపోరు కొనసాగుతోంది.
- మేడ్చల్‌లోనూ పాత, కొత్త నేతల మధ్య కొరవడిన సమన్వయం కూడా పార్టీకి నష్టం చేకూర్చనుందనే ప్రచారం జరుగుతోంది. మొన్నటివరకు మాజీ మంత్రి మల్లారెడ్డితో అంటకాగిన నాయకులకు తాజాగా పెద్దపీట వేయడంపై స్థానిక నాయకత్వంలో తీవ్ర అసమ్మతిని రాజేసింది.

బీజేపీతో సుస్థిరపాలన సాధ్యం

పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



నాగారంలో చాయ్ తాగుతూ చర్చిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

మహేశ్వరం: బీజేపీతోనే సమర్థవంతమైన సుస్థిర పాలన సాధ్యమని పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని నాగారం, మన్సాన్‌పల్లి, పెండ్యాల్, కల్వకోల్, దుబ్బచర్ల, సుభాన్‌పూర్, జాండగూడ, కోళ్లపడకల్, పొరండ్ల గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాయితీకి మారుపేరుగా నరేంద్రమోదీ పాలన సాగించారని అన్నారు. ప్రపంచంలో భారత దేశ గౌరవాన్ని పెంచారన్నారు. ఎన్ని కష్టాలు, నష్టాలు ఎదురైనా అయోధ్యలో రామమందిరం పూర్తి చేసి చరిత్రలో నిలిచిపోయారన్నారు. దేశం, ధర్మం కోసం నిస్వార్థంగా పని చేసే ఏకైక నాయకుడు అని కొనియాడారు. మరోసారి ఆయన ప్రధాని కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేస్తోందని విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. మరోసారి కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. తెలంగాణలో మెజార్టీ ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు నాగారంలో శివాజీ విగ్రహానికి పూలమాల నివాళులర్పించారు. ఓ హోటల్ వద్ద చాయ్ పే చర్చ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడారి జంగయ్య యాదవ్, నియోజకవర్గ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి అయిల్ల యాదయ్య గౌడ్, మండల అధ్యక్షుడు మాధవాచారి తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ పార్టీని ఓడించండి

- కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి
- సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి

మహేశ్వరం: మత రాజకీయాలు చేస్తూ.. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వారిని చిత్తుగా ఓడించాలని.. కాంగ్రెస్‌ను గెలిపించాలని సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కొంగర కలాన్ సమీపంలోని శ్లోక కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గ బూత్ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ గుడి, మతం పేరుతో రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. దేశ భవిష్యత్తుకు వచ్చే లోక్‌సభ ఎన్నికలు కీలకం కానున్నాయని.. బీజేపీని ఓడిస్తే ప్రజాస్వామ్యానికి మనుగడ ఉంటుందన్నారు. పదేళ్ల కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ దేశ సమగ్రత, సమైక్యతకు విఘాతం కలిగించేలా మతోన్మాదాన్ని పెంచి పోషించిందని ఆరోపించారు. మళ్లీ అధికారంలోకి వస్తే దేశానికి పెను ప్రమాదం పొంచి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, జాతీయ స్థాయిలో ప్రవేశపెట్టిన పాంచ్ న్యాయ్‌లను ప్రజలకు వద్దకు తీసుకెళ్లి చైతన్యవంతులను చేసే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏవిధంగా పని చేసి అధికారంలో తీసుకొచ్చారో అదే స్ఫూర్తితో ఎంపీ ఎన్నికల్లో పనిచేసి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బూత్ స్థాయి సభ్యుల పనితీరు ఆధారంగా త్వరలో ఇందిరమ్మ కమిటీల్లో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 ఎంపీ స్థానాల్లో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను ఎంపీగా పని చేసి సమయంలో చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని పేర్కొన్నారు. తాను చేసిన అభివృద్ధి పనులను బీజేపీ నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేశానని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంతకు ముందు బూత్ స్థాయి కార్యకర్తలు, ఇన్‌చార్జిలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జిలు నేరేళ్ల శారద, నిజాం, జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాత, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, చిగురింత నర్సింహారెడ్డి, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

ఎంపీ రంజిత్‌రెడ్డి సతీమణి సీతారెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న సీతారెడ్డి, నాయకులు

చేవెళ్ల: కాంగ్రెస్ పార్టీతో పేదలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి సతీమణి సీతారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆమె శుక్రవారం పూజలు చేసి, పార్టీ నాయకులతో కలిసి ఎన్నిక ప్రచారం నిర్వహించారు. స్థానికంగా ఉన్న అంబేడ్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపీగా తన భర్తను గెలిపిస్తే మీకు అందుబాటులో ఉండి సేవ చేస్తారన్నారు. గత ఐదేళ్లు ఎంపీగా ఉంటూ ఎప్పుడు ప్రజల కోసం పనిచేశారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో ప్రజలకు కావాల్సిన సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీగా ఏళ్ల తరబడి ప్రజల్లో ముద్ర వేసుకుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శైలజ, సమత, సరిత, నాయకులు మధుసుదన్‌గుప్తా, గోపాల్‌రెడ్డి, మల్లేశ్, అశోక్, ప్రభాకర్, శ్రీనివాస్, యాదయ్య, సాయిరెడ్డి, గోపాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహిళ మెడలోని గొలుసు చోరీ

ముసుగు ధరించి బైక్‌పై వచ్చిన దుండగులు

బంజారాహిల్స్: కూతురిని స్కూల్‌లో దిగబెట్టేందుకు నడుచుకుంటూ వెళ్తున్న మహిళ మెడలో నుంచి గొలుసు చోరీ చేసిన ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలివీ..బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.11లో నివసించే బండి శ్రీవిద్య ఉదయం 7 గంటల ప్రాంతంలో తన కూతురిని స్కూల్‌కు తీసుకువెళ్లే క్రమంలో బంజారాహిల్స్ రోడ్డు నెంబర్–1/10 చౌరస్తాలో సిగ్నల్ వద్ద బస్సు కోసం ఆగింది. యూకో బ్యాంక్ వైపు వెళ్తుండగా ముసుగు ధరించిన ఇద్దరు గుర్తుతెలియని యువకులు నెంబర్ ప్లేట్ లేని బైక్‌పై వెనుక నుంచి వచ్చి ఆమె మెడలో ఉన్న రెండున్నర తులాల మంగళ సూత్రాన్ని లాక్కొని అక్కడి నుంచి ఉడాయించారు. ఈ ఘటనలో ఆమెకు మెడపై స్వల్ప గాయాలు అయ్యాయి. యువకులు 20–25 ఏళ్ల వయస్సు మధ్య ఉంటారని బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. బంజారాహిల్స్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని స్నాచర్ల కోసం గాలింపు చేపట్టారు. ఇక్కడి సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

గృహిణి అదృశ్యంపై కేసు నమోదు

పహాడీషరీఫ్: గృహిణి ఇంటి నుంచి వెళ్లిపోయిన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. జల్‌పల్లి శ్రీరాం కాలనీకి చెందిన పెరియా శ్రవణ్ కుమార్, పావని(40) దంపతులు. వీరికి ముగ్గురు ఆడ పిల్లలు. స్థానికంగా ఉన్న ఓ బిస్కెట్ కంపెనీలో పావని పని చేస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 26న ఆమె తనతో పనిచేసే మహిళ వద్దకు డబ్బులు తీసుకొస్తానంటూ ఇంట్లో చెప్పి వెళ్లింది. కానీ తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె భర్త ఈ నెల 11న ఠాణాలో ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

అన్మాస్‌పల్లిలో..



జంగమ్మ (ఫైల్)

కడ్తాల్: మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామంలో ఓ మహిళ అదృశ్యమైన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. సంఘటనకు సంబంధించి సీఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాధాపురం జంగమ్మ(36) ఈ నెల 10న ఇంటి పక్కన వారితో చిన్న గొడవ పెట్టుకుంది. మరునటి రోజు ఉదయం ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయింది. జంగమ్మ ఆచూకీ కోసం బంధువుల ఇళ్లతో పాటు, సమీప గ్రామాల్లో వెతికినా లభించలేదు. దీంతో ఆమె కుమారుడు నాగరాజు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ తెలిపారు.

బీజేపీకి ఓటుతో బుద్ధి చెప్పాలి

కాంగ్రెస్ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి

కేశంపేట: రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే అని వర్గాలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. దీనికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. అనంతరం వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. డీకే అరుణ కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినే విమర్శిస్తుందన్నారు. ఆమె అహంకారానికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. కేంద్రంలో బీజేపీ పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రంలో ఎన్ని గృహాలను నిర్మించారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోగా 32 వేల ఉద్యోగాలను కల్పించిదన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. కలిసికట్టుగా మహబూబ్‌నగర్ ఎంపీని కాంగ్రెస్ గెలుచుకునే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అనంతరం మండల పరిధిలోని పోమాల్‌పల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ కృష్ణయ్య తన అనుచరులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు ఏపీ మిథున్‌రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు జగదీశ్వర్, మండల అధ్యక్షుడు వీరేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ యాదయ్యయాదవ్, నాయకులు జితేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, రమేష్, కరుణాకర్‌రెడ్డి, రమణరెడ్డి, సుందరయ్య, లక్ష్మయ్య, మక్బూల్, రూప్లానాయక్, అమీర్, అఖిల్ పాల్గొన్నారు.

ఫొటో లేదంటూ రగడ

కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో కేశంపేట జెడ్పీటీసీ, స్త్రీశిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి ఫొటో లేకపోవడంతో కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే ఫ్లెక్సీ పైన కొత్తూర్ మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి ఫొటో ముద్రించిన నాయకులు మండలానికి చెందిన జెడ్పీటీసీ ఫొటో ముద్రించకపోవడంతో వర్గపోరు బహిర్గతమైంది. అక్కడికి చేరుకున్న జెడ్పీటీసీ విశాల శ్రావణ్‌రెడ్డి నాయకులతో మాట్లాడి, సమావేశంలో పాల్గొనకుండా వెళ్లిపోయారు. ఇదే విషయం వాట్సాప్ గ్రూపుల్లో చెక్కర్లు కొట్టడంతో జెడ్పీటీసీ ఫొటోను బ్యానర్‌పైన అతికించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ అడ్మిషన్ Fast Track (ఇంటర్/డిగ్రీ/ డిప్లొమా /బీటెక్ ఫెయిల్) ఇండియా/UK/US/ యూరప్, MS / MBA / MBBS / LLB / PG / PHD, ఫార్మసీ/ నర్సింగ్ చేసే అవకాశం. ఫోన్: 7993080835 [H-799793]

■ Medical Registration BAMS / DAMS BHMS/ DHMS, BUMS / DUMS, BDS / DENTAL HYGIENE, GNM, BPT, DML, D.Pharma / B. Pharma /M.Pharma, Naturopathy : 9893869473 [HA-855]

Real Estate

BUILDING CONSTRUCTIONS

■ Crown-Construction వారు బిల్డింగ్ మెటీరియల్‌తో కాంట్రాక్టు SFT Rs. 1500-1800 వరకు నాణ్యమైన మెటీరియల్‌తో నిర్మించి ఇవ్వబడును. Ph: 9030828569 [HA-14271]

FLAT FOR SALE

■ Dulapally @ Kompally. New Gated, Ready to Move, 3 BHK Flats, 1500 - 1700 Sft, C'house, Pool, 3 Acre Green Park, Gated HMDA Layout, No GST. Ph: 9000433290 [HA-1889]

HOUSE FOR SALE

■ బండ్లగూడ (నాగారం) GF+FF, 100 Sq.Yds/1700Sft కంప్లీట్, Rs.76 Lacs, సెమీ స్ట్రక్చర్= Rs. 52 Lacs & కుందన్‌పల్లి (రాంపల్లి) 180Sq.Yds, 2700Sq.Yds, G.F + F.F కంప్లీట్= Rs. 1.2 Cr, సెమీ స్ట్రక్చర్=Rs.78 Laks, సంప్రదించండి: 9390805530, 6309409952, డ్రీమ్ రియాలిటీ అసోసియేట్స్ [H-778702]

LAND FOR SALE

■ 200 గజాల రెండు ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్లు అమ్మబడును @ మహేశ్వరం మండల హెడ్ క్వార్టర్స్‌కు ఆనుకొని, ఇప్పుడే ఇల్లు కట్టుకోవచ్చును. DTCP ఫైనల్ అప్రూవల్ రూ. 8500 గజం. ఫోన్: 9966521191 [H-799733]

■ శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది. మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ॥లు కంపల్సరీ ఉంటుంది. సంప్ర : 9177619716 [HA-13646]

■ 1/2 ఎకరా ఫామ్ ల్యాండ్ (2420 గజాలు) కేవలం 22 లక్షలకే తాండూర్‌కు అతి సమీపంలో CCI భారతి, పెన్నా సిమెంట్ 80 ఫీట్‌కి దగ్గరలో. Ph: 6302882699, 7337399968 [H-804767]

PLOT FOR SALE

■ B.N.రెడ్డి నగర్ టీచర్స్ కాలనీలో 200 Sq. Yards E/F, 300 Sq.Yards N/F ప్లాట్లు అమ్మబడును మరియు Plots & Flats అమ్మబడును, కొనబడును. Ph: 9866115508 [H-801609]

■ పంతంగి టూల్ ప్లాజా దగ్గరలో విజయవాడ హైవేకి ఆనుకొని 150 గజాల స్థలం కేవలం 27 లక్షలు మాత్రమే. బ్యాంక్ లోన్ కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 9704273276 [H-800470]

■ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీసైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. [H-799932]

■ హైదరాబాద్ కి అతి చేరువలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విజయవాడ హైవేకి ఆనుకొని 50 Acres HMDA & RERA అప్రూవ్ మెగా వెంచర్, ఆల్ డెవలప్‌మెంట్స్ Spot Registration, Bank Loan Available. ఫోన్: 8099444538. [HA-3801]

■ VJA, మంగళగిరి, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ., బందరు రోడ్డు, గన్నవరం, నున్న నూజివీడు రోడ్డులో కంచికచర్ల దగ్గర ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 18,500/- సంప్ర ✆ 63028 55524 [B-4]



■ న్యూ గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్‌హౌస్ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే @ నార్కెట్‌పల్లి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణంలో స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్, గోశాల సౌకర్యంతో పాటు ఎర్రచందనం, పండ్లమొక్కలు మరియు ఆర్గానిక్ కూరగాయలతో 1210గజాలు(10గుంటలు)ప్లాట్స్ కలవు. గజం2199/- సంప్ర॥9666695886 [G-144]

■ Plot No: 56, 200 Sft Sry No: 273 North Face, Venkatadri Venture, Mangalapally, Ibrahimpatnam, Ranga Reddy Dist. Cont: 7008253379 [Y-784239]

■ 2499/- Sq.yd Near Balanagar, Bangalore Highway, Fruit Plants, Red soil, 24/7 Security Compound Wall Free Main. Ph: 9652860980. [HA-31923]

■ 600 Sqy LRS Paid Plot For Sale In Lahari Green Park Bhanur Village, Near Patancheruvu. No Brokers. Ph: 9381196931 [HA-5856]

■ 200 Sqy LRS Paid Plot For Sale In NRI Colony, Kapra, Secunderabad. No Brokers. Contact: 9381196931 [HA-5857]

SHOP FOR SALE

■ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర, రేతిఫైల్ బస్టాప్ ఎదురుగా షాపులు అమ్మకం లేదా రెంట్‌కు సిద్ధంగా కలవు. మొబైల్ షాప్ / టిఫిన్ సెంటర్ / ఈ–సేవ / ఆఫీస్ / సెలూన్ / బ్యూటీ పార్లర్ / బ్యాంక్ ఏటీఎం లకు అనుకూలం. షాపులు బరాబర్ బస్టాప్ ఎదురుగా. కాల్: 8885870000. [HA-13645]

VILLAS FOR SALE

■ Ultra Affordable 2BHK Villas Near Requel Ford School Resale Villas in Gated Community, Club House, Swimming Pool. Visit to Appreciate Call: 08069045561. [H-804923]

Services

CATERING

SWEETS

■ జ్యోతి స్వీట్స్ : మధురమైన నేతి, కోవా బొబ్బట్లు తక్కువ ధరకు అమ్మబడును (క్యాటరింగ్ వాళ్లకు బొబ్బట్లు డోర్ డెలివరీ చేయబడును) సంప్ర : 9963193417, 9701800951 [H-799732]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739. [H-799731]

BUSINESS OFFER

■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేక్‌ఓవర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఖర్చులు, ✆ 89208 66865. [T-1252729]

CHITS & DEPOSITS

■ కవీంద్ర, వామన చిట్‌ఫండ్‌లో 1 లక్ష నుండి 25 లక్షల vacant & ఫ్రెష్ చిట్స్ కలవు. ఫైనాన్స్ సౌకర్యం కలదు. 9492027245, 7660990612 [H-801607]

HOME NEEDS

PEST CONTROL

■ వాసనలేని మరకలు పడని ISI కెమికల్స్ 5సం॥ వ్యారంటీతో చెదలు(బొద్దింకలు, నల్లులు, బల్లులు) నివారించే సంస్థ, హిందూస్థాన్ పెస్ట్ కంట్రోల్. సంప్ర : Ph: 7981533849, 9490179238 [HA-24]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Chitra Gopalakrishnan W/o late Mamidipudi Gopalakrishnan R/o 3-6-69/4/A Plot no: 39 Avanthi Nagar Basheerbagh Hyderabad -500029 have Changed my Name from P Chitra to CHITRA GOPALAKRISHNAN for all Records [H-804849]

■ I, Shalini Rani W/o. Yerra Vijay Chander R/o Srt-517 Sanathnagar, Hyd have changed my name to Yerra Shalini Rani. [DA-33844]

■ I, Yerra Vijaya Laxmi W/o. Yerra Chandra Shekar R/o Srt-517 Sanathnagar, Hyd have changed my name to Yerra Vijaya Lakshmi. [DA-33846]

■ I, K. Phani Prasad Rao S/o K. Rama Krishna Rao R/o flat number: 301, Kundanika Residency, DD Colony, Hyderabad, Telangana. Changed my child name in her birth certificate from K. Akshara to Karanam Akshara Rao and my name from K. Phani Prasad Rao to Karanam Phani Prasad Rao and my wife name from S. Kanchana to Karanam Kanchana. [J-24150]

OLD AGE HOME

■ వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్రూం, మేడిపల్లి / ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. Ecil, చీర్యాల్ 'x' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. [H-804763]

TOURS & TRAVELS

■ అరుణాచలగిరి ప్రదక్షిణతో 9 క్షేత్రాలు 3 రోజులు Apr 25న, పూరిజగన్నాథ్ + 14 క్షేత్రాలు 5 రోజులు జూన్ 2, మహారాష్ట్ర 5 జ్యోతిర్లింగాలు 20 క్షే॥ జూన్ 11, గోవా+శర్డిలు 24 క్షే॥ జూన్ 23. లక్ష్మీటూర్స్. ఫోన్: 9866246466. [HA-14264]

Wanted

■ ఆఫీసులో పనిచేయుటకు మేనేజర్ (F) కావలెను. 3 సం॥ల అనుభవం, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి ఉండవలెను. కూకట్‌పల్లి వారికి ప్రాధాన్యత. Ph: 8688872401 [H-799866]

■ ఆఫీసులో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (F) కావలెను. 3 సం॥ల అనుభవం కలిగి, Excel, M.S.Word వచ్చి ఉండవలెను, కూకట్‌పల్లి వారికి ప్రాధాన్యత. Ph: 8688872401 [H-799867]

■ L.B.నగర్‌లో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఆఫీసర్స్ (M/F) & లేడీ టెలికాలర్ కావలెను. మంచి జీతం. Ph: 7993421866, 6303103589 [HA-14267]

■ ఉప్పల్ డిపో వద్ద మా ఫార్మా కంపెనీకి కంప్యూటర్ ఆపరేటర్, టూరింగ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, హెల్పర్ బాయ్స్, ప్యాకింగ్ గర్ల్స్ కావలెను. Ph: 7989823219 [H-800469]

■ RTC X రోడ్స్ అశోక్‌నగర్, బాయ్స్ హాస్టల్ వంటశాలలో వంట మనుషులుగా స్త్రీ/పురుషులు కావలెను. మంచి జీతం, ఉచిత వసతి+భోజనం. 9292101119 [H-14257]

■ వల్లభపల్లి ఏరియాలో డిగ్రీ చదివిన, 40సం. లోపు వయసు కలిగిన సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గంటల డ్యూటీకి జీ: 17,000/- ఇవ్వబడును. Contact ✆ 97053 59007. [B-755561]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం జీ: 18K. Ph: 9640258899/ 9640468899 [H-799863]

■ ట్వింటీగా కాలింగ్ బాయ్స్ కావలెను. అమీర్‌పేట్, హబ్సిగూడ, నాగోల్, ఎల్‌బినగర్ వారికి ప్రాధాన్యత 7 గం॥ 450/- 14 గం॥ 900/-, 21 గం॥ 1350/- వరకు సంపాదించుకొనే అవకాశం (డైరెక్ట్ నో-ఫీజు, నో-కన్సల్టెన్సీ). సంప్ర: 9642999940 [H-804848]

■ గుజరాత్‌లోని మార్వాడి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను జీతం: 13k - 17k, రీజనల్ ఆఫీసు: కూకట్‌పల్లి JNTU. ఫోన్: 9440096691, 9705216479 [H-787839]

■ ప్రముఖ ట్రేడింగ్ సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు రియల్ ఎస్టేట్, LIC, MLMలు చేసిన & రిటైర్డ్ ఉద్యోగులు కావలెను. జీతం+కమీషన్. 9010620618, 9052344464 [G-788]

■ Wanted Female Telecallers. Qualification 10th to Degree. No Consultancy, Direct Job, Fixed Salary. Address: Ameerpet. Contact : 7075239265 [HA-13647]

■ Required Agency/Agent For Digital Marketing / Social Media Business Promotions Ads on Google, FB, Instagram, Whatsapp, E-Paper : 9893869473 [HA-854]

■ Hiring ! Marketing Prenuers! Job Openings for Asst. Marketing Mngr & Field Marketing Executives (MALE / FEMALES) to work in BUZZ GROUPS (HOLIDAYS PACKAGES, CURRENCY EXCHANGE etc.,) Exp : 0-5 years in Service Industry, Qual : INTERMEDIATE / ANY & GOOD COMMUNICATION SKILLS, NO CONSULTANCY, No Part Time / No Joining Fee. Place : Hyderabad only, cell : 8886684848, www.buzzgroups.in [A-784611]

FACULTY TEACHERS

■ Pavithra Int. School is Hiring Teaching & Admin and Principals For Branches in Hyd. Ph: 9392666437, Watsap 9248038091. Email: careers@pavithra.net [H-804922]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రేపు వీరశైవ లింగాయత్ సమావేశం

కడ్తాల్: మండల కేంద్రంలోని శివాలయంలో ఈ నెల 14న నిర్వహించనున్న వీరశైవ లింగాయత్ లింగబలిజ సంఘం సమావేశానికి సభ్యులందరూ హాజరు కావాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మిర్యాణం అనిల్‌కుమార్ కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారంతో పాటు, సంఘం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలు అన్వేషిస్తామన్నారు.

బెల్టు షాపుపై పోలీసుల దాడి

13.86 లీటర్ల మద్యం స్వాధీనం

మొయినాబాద్: ఎలాంటి అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపుపై పోలీసులు దాడి చేశారు. 13.86 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన మొయినాబాద్ మండల పరిధిలోని మేడిపల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మేడిపల్లి రెవెన్యూలో ప్రగతి రోడ్‌లో అదే గ్రామానికి చెందిన కుమ్మరి రాజు కిరాణషాప్ నిర్వహిస్తున్నాడు. అందులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు గురువారం రాత్రి పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అర్ధరాత్రి సమయంలో దాడిచేసి షాపులో ఉన్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ సుమారు రూ.11 వేలు ఉంటుందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

మైలార్‌దేవ్‌పల్లి: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుర్గానగర్ నుంచి ఆరాంఘర్ వెళ్లే ప్రధాన రహదారిలోని పల్లాడియం ఫంక్షన్ హాల్ సమీపంలో గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని స్థానికులు డయల్ 100కు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. మృతుడి వయస్సు (55) భిక్షటన చేసే వ్యక్తిగా గుర్తించి ఆహారం లేక మృతి చెంది ఉండవచ్చని స్థానికులు పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధుడి అదృశ్యం

మణికొండ: ఇంట్లో నుంచి వెళ్లిన వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గంధంగూడలో గురువారం జరిగింది. నార్సింగి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గంధంగూడలోని వెస్ట్ ఎండ్ కాలనీకి చెందిన బీటీ ఏసురత్నం గురువారం తెల్లవారుజామున 4 గంటలకు ఇంటి నుంచి వెల్లాడు. అర్ధరాత్రి అయినా తిరిగిరాలేదు. పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో అతని అల్లుడు వినోద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

బకెట్‌లో పడి చిన్నారి మృతి

జీడిమెట్ల: బాత్‌రూంలో ఆడుకుంటున్న చిన్నారి నీటి బకెట్‌లో పడి మృతిచెందిన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. చింతల్ అంబేడ్కర్ నగర్‌కు చెందిన సుధాకర్, బిందు దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఆద్య(5), లిరి(1) ఉన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఇద్దరు చిన్నారులు బాత్‌రూంలో ఉండగా తల్లి బయట వాషింగ్‌మిషన్‌లో బట్టలు వేస్తుంది. కొద్ది నిమిషాల వ్యవధిలో పెద్దపాప ఆద్య బయటకు వచ్చి లిరి నీటి బకెట్‌లో పడిపోయిందని చెప్పింది. వెంటనే తల్లి బాత్‌రూంలోకి వెళ్లి చూడగా చిన్నారి లిరి బకెట్‌లో పడి ఉలుకూ పలుకు లేకుండా ఉంది. వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తీసుకెళ్లగా చిన్నారి అప్పటికే మృతిచెందినట్లు డ్యూటీ డాక్టర్ తెలిపారు. చిన్నారి తండ్రి సుధాకర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రేపు శోభాభినయం

సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ నృత్య గురువు పద్మశ్రీ డా.శోభా నాయుడు జయంతి సందర్భంగా మాదాపూర్‌లో శిల్పారామం వేదికగా 'శోభాభినయం-2024' పేరిట నృత్యనివాళి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ నెల 14 వ తేదీ సాయంత్రం 5 గంటలకు ఈ సాంస్కృతిక కార్యక్రమం జరగనుందని శ్రీనివాస కూచిపూడి ఆర్ట్ అకాడమీ శిష్యులు తెలిపారు. ముఖ్యఅతిథులుగా అలేఖ్య పుంజాల, కథక్ నృత్య కళాకారుడు అంజు బాబు, కూచిపూడి నృత్య గురువు సుధీర్ రావు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వానికి అభివృద్ధిపై అవగాహన లేదు



సమావేశంలో మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



మాట్లాడుతున్న క్యామ మల్లేశ్

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- క్యామ గెలుపునకు కృషి చేయాలని పిలుపు

ఇబ్రహీంపట్నం రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వానికి అభివృద్ధి అవగాహన లేదని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం స్థాయి సమావేశం బొంగ్లూర్ సమీపంలోని ప్రమీదా గార్డెన్‌లో జరిగింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం రెండో సమావేశం కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ పాలనలో అన్ని విధాలా అభివృద్ధి చేందిందన్నారు. ఒక్క ఐటీ శాఖ మంత్రి 11 సార్లు నియోజకవర్గానికి వచ్చి కోట్లాది రూపాయలు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన నిధులకు పనులు ప్రారంభించాల్సిన ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. అయిపోయిన పనులకు బోర్డులు పెట్టుకొని సొమ్మొక్కడిది సోకు మరొకడిది అన్నట్లు చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించుకోవడానికి అందరూ కలిసి పని చేయాలని సూచించారు. అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

అభివృద్ధికి కృషి చేస్తా

క్యామ మల్లేశ్ మాట్లాడుతూ.. నేను సాధారణ ప్రజల్లో కలిసిపోతానన్నారు. మీరు గెలిపిస్తే కాపలాదారునిగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థిని ఎవరూ గుర్తు పట్టలేరన్నారు. బీజేపీ అభ్యర్థి డాక్టర్‌గా ఉంటే కేసీఆర్ తీసుకొచ్చి ఎంపీగా చేస్తే మోసం చేసి బీజేపీలోకి వెళ్లిపోయాడని విమర్శించారు. బీఆర్ఎస్ సెక్యూలర్ పార్టీ అన్నారు. యాదాద్రిని నిర్మించిన కేసీఆర్ నిజమైన హిందువాదన్నారు. ప్రాంతం అభివృద్ధి కావాలంటే తప్పకుండా బీఆర్ఎస్ గెలవాలన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

రాబోయేది ఎన్నికల సమరమే

ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం మాట్లాడుతూ.. ఇప్పటి నుంచి రాబోయేది ఎన్నికల సమరమేనన్నారు. కాంగ్రెస్ అభివృద్ధి చేయలేదన్నారు. రైతుబీమా, రైతుబంధు లేదు, పెన్షన్లు లేవన్నారు. మంత్రిగా చేయని వ్యక్తి ముఖ్యమంత్రి కావడం వల్లే ఇబ్బందులు వస్తున్నాయన్నారు. క్యామ మల్లేశ్‌ని గెలిపించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి, దండెం రాంరెడ్డి, ఎంపీపీ కృపేష్, జెడ్పీటీసీ జంగమ్మ, ఏర్పుల చంద్రయ్య, మంకు ఇందిర, బుగ్గరాములు, సురేష్, రాంరెడ్డి, జంగయ్య, వెంకట్‌రెడ్డి, దామోదర్, కల్యాణ్‌నాయక్, అనిత గౌడ్, సుకన్య, అశ్వినిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బసవేశ్వరుడి సేవలు చిరస్మరణీయం

వీరశైవ లింగాయత్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ల సంగమేశ్వర్



బసవేశ్వరుడి విగ్రహావిష్కరణలో పాల్గొన్న నాయకులు

మంచాల: సమాజ మార్పు కోసం ఆనాడే కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ బసవేశ్వరుడని వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ల సంగమేశ్వర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంచాల మండల కేంద్రంలోని పోల్కమ్మ చెరువు కట్టపై వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం మండల అధ్యక్షుడు కొత్తూర్ శేఖరప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహాత్మ బసవేశ్వరుడి విగ్రహ ఆవిష్కరణలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బసవేశ్వరుడు ఆనాటి సమాజంలో అసమానతలు, వర్ణ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించాడన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పించి రాజ్య పాలన సాగించిన గొప్ప నాయకుడని కొనియాడారు. లింగ బేధం లేకుండా అందరూ సమానమని, ఆనాడే స్త్రీలకు అవకాశాలు కల్పించారన్నారు. ప్రతి మానవుడు సమాజం, సాటి ప్రజల పట్ల గౌరవంతో ఉండాలని సూచించాడన్నా రు. కార్యక్రమంలో ఆ సంఘం సెంట్రల్ కమిటీ సభ్యుడు శివకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఎం.శ్రావణి, రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి విద్యులత, ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి, నాయకులు అశ్విని, భిక్షపతి, జ్ఞానేశ్వర్, వెంకటేశ్వరరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, హరీష్, అనిల్, పెంటప్ప, రాజప్ప, చంద్రశేఖర్, పరమేష్, సతీష్, చంద్రకాంత్, మల్లప్ప పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే పనులు



షాపూర్‌తండాలో మహిళలకు నమస్కరిస్తున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

శంషాబాద్ రూరల్: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే నాటి సీఎం కేసీఆర్ అభివృద్ధి పనులు చేపట్టి తన గొప్పను చెప్పుకున్నారని చేవెళ్ల బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో నిర్మించిన రైతువేదికలు, వైకుంఠధామాలు, రోడ్లకు పీఎం మోదీ నిధులు మంజూరు చేస్తే.. కేసీఆర్ వాటిని తన ఖాతాలో వేసుకుని ప్రచారం చేశారన్నారు. చైనా, పాకిస్తాన్ నుంచి దేశాన్ని రక్షిస్తూ దేశంలోని నిరుపేదలదను అభివృద్ధి పథంలోకి తీసుకువస్తున్న ఘనత మోదీకే దక్కుతుందన్నారు. దేశం తర్వాతనే కుటుంబం అనే విధానంతో మోదీ పాలన సాగిస్తున్నారని కొనియాడారు. బీజేపీకి ఓటు వేసి గెలిపించి మూడోసారి కూడా మోదీని ప్రధాని పీఠంపై కూర్చోబెడుదామని అభ్యర్థించారు. యాత్ర ముచ్చింతల్, మదన్‌పల్లి కొత్తతండా, షాపూర్‌తండా, సంఘీగూడ, గుర్జుగడ్డతండా, హమీదుల్లానగర్, శంకరాపురం, పోశెట్టిగూడ, బహదూర్‌గూడ, రషీద్‌గూడ, గ్రామాల్లో కొనసాగింది. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.